www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 23 డిసెంబర్ 2025

5

పశ్చిమ గోదావరి

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - భీమవరం

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్లో పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రవీణ్ కుమార్ రెడ్డి సోమవారం మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమీక్షించారు. ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేసిన టీం సభ్యులందరూ ప్రతిరోజు వారి పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలించి కొత్తగా ఆక్రమణలు, వాహనాలు రోడ్ల పక్క పార్కింగ్ చేయడం వంటివి గుర్తించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు మెరుగైన ప్రణాళిక, ప్రజల్లో అవగాహన పెంచడం ముఖ్యమన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, ట్రిబుల్ డ్రైవింగ్ వంటి వాటిని అరికట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రామచంద్రారెడ్డి, తహాశీల్దార్ రావి రాంబాబు, పట్టణ సిఐ నాగరాజు, ట్రాఫిక్ సిఐ పి.శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ నియంత్రణ టీం సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమం

పేదల ఉపాధికి నష్టం కలిగించాలని చూస్తే ఊరుకోం

సిపిఎం రౌండ్‌టేబుల్ సమావేశం స్పష్టీకరణ

ఆహారాన్ని, ఉపాధిని గ్యారెంటీ చేసిన ఘనత ఉపాధి చట్టం సొంతం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బలరాం



మంతెన సీతారాం

కామన నాగేశ్వరరావు

హరికుమార్ రాజు

ప్రజాశక్తి - భీమవరం

పేదల ఉపాధికి నష్టం కలిగిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని సిపిఎం రౌండ్‌టేబుల్ సమావేశం హెచ్చరించింది. విబిజీ రాంజీ పథకాన్ని ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చింది. 11 ఏళ్ల బిజెపి పాలనలో ఏ ఒక్కరూ మనశ్శాంతిగా లేరని, చివరకు నిరుపేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి కుట్రపన్నడం దారుణమని విమర్శించింది. స్థానిక మెంటేవారితోటలోని సుందరయ్య భవనంలో ఉపాధి హామీ చట్టానికి సవరణ పేరుతో తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రౌండ్‌టేబుల్ సమావేశం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యవక్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడారు. ఆహారానికి, ఉపాధికి గ్యారంటీ కల్పించింది ఉపాధి హామీ చట్టమని అన్నారు. వి బి జి రామ్‌జీ పేరుతో కొత్త చట్టం పేదల ఉపాధి గ్యారెంటీ లేకుండా చేయడమేనన్నారు. నాడు యుపిఎ-1 ప్రభుత్వం వామపక్షాల సహకారంతో ఏర్పడిందని, దాని ఫలితమే ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం వంటివి పేదలకు ఉపయోగపడేలా తీసుకొస్తే నేడు మోడీ ప్రభుత్వం వాటన్నింటినీ నిర్వీరం చేస్తుందని విమర్శించారు. విబి జీ రాంజీ అమలుకు చేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాతపాటి హరి కుమార్‌రాజు మాట్లాడుతూ వలసల నివారణకు యుపిఎ ప్రభుత్వం నాడు ఉపాధి హామీ చట్టాన్ని తెస్తే నేడు మోడీ ప్రభుత్వం గాంధీ పేరు తొలగించి రాంజీ పేరు పెట్టడం పేదలను మోసం చేయడమేనన్నారు. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కామన నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంట్లో వైసిపి ఎంపీలు దీనిపై స్టాండింగ్ కమిటీ ముందు చర్చ పెట్టాలని కోరినా కేంద్ర ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లిందని విమర్శించారు. గతంలో 90 శాతం నిధులు కేటాయించే కేంద్రం నేడు 60 శాతానికి తగ్గించి రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపిందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ మంతెన సీతారాం మాట్లాడుతూ మోడీ మందబలంతో పేదల హక్కులను హరించడమే కాకుండా నేడు గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెడుతున్న ఉపాధి చట్టాన్ని మార్పు చేయడం సిగ్గుచేటన్నారు. రానున్న రోజుల్లో ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు సాగించే పోరాటానికి తమ వేదిక పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంక కృష్ణమూర్తి, ఎంసిపిఐ(యు) జిల్లా నాయకులు గురుగుబెల్లి రాంబాబు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఓట్లు చోరీ అంశాన్ని ప్రజల నుండి మళ్లించేందుకే పార్లమెంట్లో ఈ చట్టాలను మార్పు చేస్తుందన్నారు. బిఎస్‌పి జిల్లా నాయకులు మురాల రత్నంరాజు, ఈది శేఖర్‌బాబు, దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందరకుమార్, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోన జోసఫ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ హక్కుల రక్షణకు ఐక్యంగా పోరాడాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించకపోతే రానున్న రోజుల్లో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ జిల్లా అధ్యక్షులు ఈది రవికుమార్, దళిత నాయకులు, సీనియర్ అడ్వకేట్ బోకూరి విజయరాజు మాట్లాడుతూ కరోనా కాలంలో పేదల కడుపు నింపింది ఉపాధి హామీ చట్టమేననే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి పి.పూర్ణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు చిర్ల పుల్లారెడ్డి, పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ఎం.వైకుంఠరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎస్‌కె.వలీ మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలనే పోరాటంలో తమవంతు పాలుపంచుకుంటామని తెలిపారు. సమావేశంలో పట్టణ నాయకులు బి.సత్యనారాయణ, ఐద్వా నేత సరోజిని పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జెసి రాహుల్ కుమార్ రెడ్డి

వినతులు స్వీకరిస్తున్న జెసి

ప్రజాశక్తి - భీమవరం

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం పిజిఆర్‌ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి డిఆర్‌ఒ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడీ కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు జిల్లాలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన 265 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పిజిఆర్‌ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. స్వీకరించిన ప్రతి అర్జీకీ అర్థవంతమైన సమాధానాలిస్తూ పరిష్కరించాలని, ప్రతి అర్జీనీ ఆడిట్ చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, వృద్ధుల సంక్షేమ అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబర్ దుర్గా ప్రసాద్, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ ద్వారా రూ.26 వేలు వేతనమిస్తారా

సిఐటియు ఆధ్వర్యాన ర్యాలీ

మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు

కాళ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు

ప్రజాశక్తి - తణుకు

లేబర్ కోడ్స్ ద్వారా కనీస వేతనం రూ.26 వేలు అమలు చేస్తారా అని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ ప్రశ్నించారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి వేల్పూరు రోడ్డు మీదుగా నరేంద్ర, మున్సిపల్, గవర్నమెంట్ హాస్పటల్, వెంకటేశ్వర ఫ్లై ఓవర్ మీదుగా పైడిపర్రు నుంచి జంక్షన్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్, మండల కన్వీనర్ గుబ్బల గోపీ మాట్లాడారు. రాష్ట్రం మొదటి సారిగా సిఐటియు 18వ అఖిల భారత మహాసభ విశాఖపట్నంలో జరుగుతున్నాయని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు సమరశీల పోరాటాలు చేస్తోందన్నారు. అధికారంలో ఉన్న పార్టీలు కార్మికులు, ఉద్యోగులు, ప్రజల సమస్యలు పరిష్కారం చేయనప్పుడు ఎందుకని తెలిపారు. విశాఖలో జరుగుతున్న సిఐటియు మహాసభలో మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల గురించి చర్చించి పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. కార్మికుల జోలికి వస్తే ఎలా ఉంటుందో పోరాటాల ద్వారా చూపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎ.అజయకుమారి, గార రంగారావు, వల్లూరి వెంకటేశ్వరరావు, ఎన్. ఆదినా రాయణ బాబు, రమేష్, బ్రహ్మాజీ, నాని, ఎస్ఎన్.మూర్తి, వెంకటేష్, జ్యోతిబాబు, నాగేంద్రకుమార్, అయ్యప్ప, ఎం.గోవిందరాజులు, సిహెచ్.రామకృష్ణ, గంగాధర్‌రెడ్డి, తరుణ్ తేజ, కిషోర్, అయ్యప్ప, శ్రీనివాస్, రాజు, రాంప్రసాద్, దుర్గారావు పాల్గొన్నారు.

కాళ్ల : సిఐటియు ఆలిండియా మహాసభను జయప్రదం చేయాలని జనవరి 4న జరిగే బహిరంగ సభకు కార్మికులు వేలాదిగా తరలిరావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొర్ల రామకృష్ణ, మండల సూరిబాబు కోరారు. మహాసభ జయప్రదం కావాలని కోరుతూ సోమవారం కాళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీ బస్టాండ్ నుండి అంబేద్కర్ బొమ్మ కొత్తపేట వరకూ సాగింది. ర్యాలీలో తిరుమాని శ్రీను, తానుకొండ వెంకటేశ్వరరావు, గండికోట వెంకటేశ్వరరావు, నాగిడి ఆంజనేయులు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉపయోగపడే సైన్స్‌ను అభివృద్ధి చేయాలి

సైన్స్ ఫెయిర్‌లో ఎంఎల్‌సి గోపీమూర్తి, కలెక్టర్ నాగరాణి

పావురాలను ఎగురవేస్తున్న ఎంఎల్‌సి, కలెక్టర్, అధికారులు

ప్రజాశక్తి - వీరవాసరం

పేదలకు ఉపయోగపడే సైన్స్ అభివృద్ధి చేయాలి తప్ప పేదల పొట్టకొట్టే విధంగా కొత్త సైన్స్ ఆవిష్కరణలు ఉండకూడదని ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి అన్నారు. జిల్లా సైన్స్ ఫెయిర్ వీరవాసరం ఎంఆర్‌కె జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం కలెక్టర్, ఎంఎల్‌సిప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి ఏడు కేటగిరిలు మంకి గన్, వేస్ట్ మేనేజ్‌మెంట్, సోలార్ ఎనర్జీ, స్లీప్ డిటెక్టర్, ఆరోగ్యమిత్ర, వాటర్‌సేవర్, నేపియర్ బోనస్ వంటి సుమారు 150 ప్రాజెక్టులు ప్రదర్శించారు. జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సిలు బొర్రా గోపీమూర్తి, కవురు శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం గోపీమూర్తి మాట్లాడుతూ శాస్త్రవేత్తలు అవ్వాలంటే డబ్బున్నవాడో, బాగా చదువుకున్న వాడో కానవసరం లేదని థామస్ అల్వా ఎడిసన్ ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. కంటి చూపు సరిగ్గా లేక అక్షరాలు కూడా సరిగ్గా గుర్తించలేని ఎడిసన్ ఇంటి వద్దే చదువుకుని ప్రపంచానికి వెలుగునిచ్చే బల్బును కనుగొని సైంటిస్ట్ అయ్యాడన్నారు. విద్యార్థుల్లో ఉన్న ఆసక్తిని బయటకు తీసి సమాజానికి ఉపయోగపడే కొత్త ఆవిష్కరణలు ఆవిష్కరించడానికి ఇటువంటి సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో ఉపాయోగపడతాయన్నారు. జిల్లాలో ఎంతో మంది సైంటిస్ట్‌లుగా ఎదిగారని, వారిలో స్వామిజ్ఞానానంద, ఎల్లాప్రగడ సుబ్బారావు, ఎవిఎస్.రావు ఉన్నారని తెలిపారు. ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి సమాజం మారాల్సిన అవసరం ఉందన్నారు. విద్యతో పాటు ఆటల పోటీలు ఎంత అవసరమో సైన్స్ పట్ల ఆసక్తి కనబర్చాలన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు నాయకులు, అధికారులు ఆసక్తిగా తిలకించి వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నేలపై రంగులతో తీర్చిదిద్ది ప్రధాన ఆకర్షణగా నిలిచిన ఎల్లాప్రగడ సుబ్బారావు చిత్రాన్ని తిలకించి డ్రాయింగ్ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చదువుతోపాటు అన్ని యాక్టివిటీస్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని, విజ్ఞానంతో పాటు భవిష్యత్తు మార్గదర్శకాలుగా అవి నిలుస్తాయని తెలిపారు. చిన్న వయస్సు ఉండే సైంటిఫిక్ పవర్‌ను అలవర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అప్పుడే జీవితంలో ముందుకెళ్లడానికి దోహదపడుతుందన్నారు. సైన్స్ ఫెయిర్‌లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వారిని ప్రోత్సహిస్తూ విద్యార్థులను ముందుకు నడిపిస్తున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. 40 ఏళ్ల కిందట ఆకలితో పస్తులుండి చదువుకునే రోజులు ఉండేవని, నేడు విద్యార్థులకు అటువంటి పరిస్థితి లేదని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని, మంచి మార్కులతో పాసై బయటకొస్తే భవిష్యత్తుతో అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులలో చదువుతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత, అలంకరణను పెంపొందించేలా 'ముస్తాబు' పేరిట కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. వ్యక్తిగత శుభ్రత, అలంకరణ ఎలా ఉండాలనేది నేర్పించడానికే ముస్తాబు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. డిఇఒ ఇ.నారాయణ మాట్లాడుతూ నేడు జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించుకుంటున్నామని, జాతీయ స్థాయి పోటీలకు ఎంట్రీ కోసం మనకి రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు చక్కని ప్రాజెక్టులు తీసుకొచ్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎపిసి పి.శ్యాంసుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాసరావు, డిప్యూటీ డిఇఒ రమేష్, తణుకు డిప్యూటీ డిఇఒ సత్యనారాయణ, జిల్లా సైన్స్ ఆఫీసర్ వి.పూర్ణచంద్రరావు, ఎంపిపి వీరవల్లి దుర్గ భవాని, తహాశీల్దార్ ఎవి.రామాంజనేయులు, సర్పంచి చికిలే మంగతాయారు , విద్యార్థులు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా

జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

మాట్లాడుతున్న జెసి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో యూరియా కొరత లేదని రబీ సీజన్‌కు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. జిల్లాలో రబీకి, అన్ని పంటలకు అవసరమైన 36,820 మెట్రిక్ టన్నుల యూరియా, ఎరువుల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నాటికి 7,009 మెట్రిక్ టన్నుల యూరియా ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అక్టోబర్ నుంచి ఈనెల 22 వరకూ జిల్లాలో మొత్తం 7,668 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగినట్లు తెలిపారు. రాబోయే 21 రోజులకు 467 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని, ప్రస్తుతం 9,109 మెట్రిక్ టన్నుల యూరియాను కో ఆపరేటివ్ సొసైటీల్లో, ఆర్ఎస్‌కెల్లో, మార్క్‌ఫెడ్ గోదాముల్లో, రిటైల్, హోల్‌సేల్, కంపెనీ గోదాముల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులను కొనుగోలు చేసినప్పుడు బస్తాపై ముద్రించిన ఎంఆర్‌పి ధరలను చూసుకుని, దాని ప్రకారం డబ్బులు చెల్లించి, రసీదు పొందాలన్నారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే వారి లైసెన్స్ రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

27, 28 తేదీల్లో జిల్లా స్థాయి గోదావరి క్రీడా పోటీలు

ఈనెల 27, 28వ తేదీల్లో జిల్లా స్థాయి గోదావరి క్రీడా పోటీలు ప్రారంభం కానున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా స్థాయి గోదావరి క్రీడోత్సవాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. డివిజన్ స్థాయిలో జరిగిన గోదావరి క్రీడోత్సవాల్లో గెలుపొందిన క్రీడాకారులందరూ జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. జిల్లాస్థాయి క్రీడల్లో 25 శాఖలకు సంబంధించిన ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, షటిల్, క్యారమ్స్, చెస్, షాట్‌పుట్ తదితర 9 రకాల క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో ఆడే క్రీడాకారులందరూ రేపటి లోగా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాస్థాయి అధికారులందరూ క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. గోదావరి జిల్లా స్థాయి క్రీడోత్సవాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డిఆర్‌ఒ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడీ కెసిహెచ్.అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

సొసైటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

డిసిసిబి వద్ద ధర్నాలో సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్

ధర్నాలో అభివాదం చేస్తున్న నేతలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే రానున్న కాలంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహించాల్సి వస్తుందని సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ హెచ్చరించారు. ఎపి రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జెఎసి) పిలుపులో భాగంగా సోమవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో అజయ్‌కుమార్ మాట్లాడుతూ సహకార రంగంలో రైతులకు, ప్రజలకు సేవలందిస్తున్న సహకార సంఘ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలు తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా ఉద్యోగులు పెద్దసంఖ్యలో ధర్నాలో పాల్గొన్నారు. సొసైటీ ఉద్యోగులకు జిఒ నెం.36 అమలు చేయాలని, వేతన సవరణ వెంటనే చేయాలని, గ్రాట్యూటీ చెల్లించాలని, ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, సొసైటీల ప్రయివేటీకరణ ఆలోచన విరమించుకోవాలని, సిబ్బందిని కుదించే ఆలోచన మానుకోవాలని నినదించారు. ఉమ్మడి జిల్లా యూనియన్ నాయకులు కెవివి.సత్యనారాయణ, టి.గంగరాజు, కృష్ణశాస్త్రి, పెద్దిరాజు, రామచంద్రరావు, ప్రసాదరావు, సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2019లో జారీ చేసిన జిఒ నెం.36ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసిసిబి, ఆప్కాబ్ తమ వంతు నిధులు సమకూర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిఎసిఎస్‌లకు డివిడెంట్లు ఇవ్వకుండా, సిబ్బంది వేతనాల ఖర్చులో తమ వాటాలు భరించకుండా డిసిసిబి, ఆప్కాబ్ కాలక్షేపం చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 2019, 2024 వేతన సవరణ వెంటనే చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 2019 తర్వాత చేరిన వారిని క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో వైసిపి ప్రభుత్వం చేసిన సవరణలను టిడిపి అధికారంలోకి వచ్చినా రద్దు చేయకుండా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విమర్శించారు. సిఐటియు నాయకులు సిహెచ్.సుందరయ్య, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార సంఘాల వ్యవస్థను ప్రయివేటుపరం చేసేందుకు మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రయత్నిస్తోందని, ఆ విధానాలనే రాష్ట్రంలో అధికారంలో ఉన్నవారూ అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగులందరికీ చట్టప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని కోరారు. సంఘాల్లో సిబ్బందిని కుదించే ఆలోచనలను ప్రభుత్వాలు మానుకోవాలని హితవు పలికారు. సంఘాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పే ప్రయత్నాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం డిసిసిబి జిల్లా మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు సుబ్బారావు, వీరయ్య, రాధాకృష్ణ, సర్వేశ్వరరావు, వలీ, అమర్నాథ్ నాయకత్వం వహించారు.

పని భారం తగ్గించాలి

తహాశీల్దార్‌కు విఆర్‌ఒల వినతి

ఎలక్షన్ డిప్యూటీ తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న విఆర్‌ఒలు

ప్రజాశక్తి - ఉండి

వివిధ యాప్‌ల సర్వే పేరిట తమపై పెంచిన పని భారాన్ని తగ్గించాలని విఆర్‌ఒల అసోసియేషన్ మండల అధ్యక్షులు శైలాడ చిన్నారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ రత్నకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ విఆర్‌ఒలు బూత్ లెవల్ అధికారులుగా పనిచేస్తున్నారని, అంతేకాకుండా రీసర్వే పేరిట గ్రామాల్లో రైతుల వద్ద నుంచి సమాచారం తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే వివిధ యాప్‌ల పేరిట మరింత సమాచారం తెలుసుకోవాలని, తమపై పని భారాన్ని ప్రభుత్వం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి పన్ను వసూలు, సుమోటో కాస్ట్ ధ్రువపత్రాలు, హౌసింగ్ దరఖాస్తులు, మ్యుటేషన్, ఇతర రెవెన్యూ విధులు నిర్వహిస్తూ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విఆర్‌ఒలపై పని భారం తగ్గించి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలని, అలాగే బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అదర్ ఆప్షన్‌లో వేసుకునేందుకు వెసులుబాటు కల్పించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో అద్దంకి బాబి, కృష్ణంరాజు, అప్పలాచార్యులు, గోవిందరాజులు, విజయలక్ష్మి, మరియమ్మ, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, కెఎస్ఎన్.వర్మ తదితరులు ఉన్నారు.

వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకోవాలి

విగ్రహావిష్కరణలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - భీమవరం

నేటి యువతరం వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సోమవారం ఉండి బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు, వర్మ మాట్లాడుతూ అటల్ జీ రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ గౌరవించే మహోన్నత వ్యక్తి అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాధవ్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు. తొలుత అటల్-మోడీ సుపరిపాలన యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ పాకా సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎంఎల్‌ఎలు ఆరిమిల్లి రాధాకృష్ణ, పితాని సత్యనారాయణ, జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్ ఉద్యమంలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - తణుకు

వివక్ష లేని, దోపిడీ లేని రాజ్యం కోసం తలపెట్టిన ప్రజా రిపబ్లిక్ ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని దారిదీపం సంపాదకులు డివివిఎస్.వర్మ పిలుపునిచ్చారు. సోమవారం దువ్వ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వర్మ మాట్లాడుతూ మన దేశం ప్రజలందరిదీ అని, మతపరమైన, కుల పరమైన, స్త్రీ పరమైన వివక్షకు తావులేకుండా అందరూ సమాన హక్కుదారులుగా ప్రకటించిన రాజ్యాంగలోని లౌకిక వాదాన్ని ఆచరణలో అమలు కోసం సాగించే ప్రజా ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. పేదరికానికి వివక్ష, దోపిడీలే కారణమని అన్నారు. 10 శాతంగా ఉన్న కార్పొరేట్ శక్తులు 78 శాతం దేశ సంపద పోగుపడిందని, సంపదను సృష్టించే శ్రమ జీవులు పేదలగానే మిగిలిపోయారని తెలిపారు. రైతుల పంటలకు లాభాసాటి మద్ధతు ధర, యువతకు ఉపాధినిచ్చే నైపుణ్యాలను అందించాలనే లక్ష్యంతో సాగే ఈ ఉద్యమంలో ప్రజా సంఘాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయపోరాట సమితి రాష్ట్ర నాయకులు పేరూరి మురళీకుమార్, డాక్టర్ రమేష్‌చంద్ర, టి.అప్పలస్వామి, యు.మురళీ, నేకూరి శివ, సనమండ్ర వెంకటేశ్వరరావు, యార్లగడ్డ దాసు, చిడిపి నాగబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

కలవపూడి సొసైటీలో రైతులకు విశిష్ట సేవలు

ఛైర్మన్ మంతెన చిన నరసింహరాజు

రైతుకు హాట్ ఫ్లాస్క్ అందిస్తున్న ఛైర్మన్

ప్రజాశక్తి - కాళ్ల

కలవపూడి సొసైటీ ద్వారా రైతులకు, ఖాతాదారులకు విశిష్ట సేవలు అందిస్తున్నామని కలవపూడి సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ మంతెన చిన నరసింహరాజు అన్నారు. కలవపూడి సొసైటీలో 2026 సంవత్సరానికి సంబంధించి సొసైటీ ద్వారా ప్రచురించిన క్యాలెండర్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. త్రిసభ్య కమిటీ సభ్యులు, సొసైటీ ఉద్యోగుల సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంతెన చిన నరసింహరాజు మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే రైతులకు, సంఘ అప్పుదారులకు, డిపాజిట్ దారులకు, లాకర్స్ వినియోగదారులకు క్యాలెండర్‌తో పాటు ఒక గిఫ్ట్‌ను అందిస్తున్నామన్నారు. సుమారు 400 మందికి క్యాలెండర్, హాట్ ఫ్లాస్క్ ను అందిస్తున్నామన్నారు. సొసైటీ అభివృద్ధికి సహకరిస్తున్న రైతులకు, ఖాతాదారులకు, ఉద్యోగులకు ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సిఇఒ కనుమూరి నరసింహరాజు, డైరెక్టర్లు పెన్మెత్స జానకీరామరాజు, వాతాడి రామారావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆచంట అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం : కలెక్టర్

భీమవరం : ఆచంట నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఆచంట ప్రజల ఫిర్యాదులు, విజ్ఞాపనలపై చర్చించేందుకు కలెక్టర్ ఎంఎల్ఎ పితాని సత్యనారాయణతో కలిసి జెసి, ఆర్‌డిఒ, నియోజకవర్గం అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెనుగొండ మండలం మార్టేరు గ్రామం ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇప్పిస్తానంటూ మభ్యపెట్టి ఒక నాయకుడు డబ్బులు వసూలు చేసి మోసం చేశారని కొంతమంది లిఖితపూర్వకంగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేయాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఒ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్‌డిఒ దాసిరాజు, ఆచంట, పెనుమంట్ర తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

పాలకొల్లు : పాలకొల్లు ఎంఎంకెఎన్ఎం ఉన్నత పాఠశాలలో 1989-1994 సంవత్సరాల మధ్య చదివిన విద్యార్థులు సంఘంగా ఏర్పడి వారి బ్యాచ్ లోని వారికి ఏదైనా ఇబ్బందులు వచ్చినప్పుడు అందరూ అండగా నిలుస్తున్నారు. గతంలో వారి మిత్రుడు కేన్సర్‌తో చనిపోయినప్పుడు వాళ్ల కుమార్తె పేరు మీద లక్ష రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్ వేయడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం కాలేయ వ్యాధితో మరణించి, ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న జామాను శ్రీనివాస్ కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. ఈ బ్యాచ్ వారందరూ కలిపి లక్ష రూపాయలు సేకరించి వాళ్ల కుమార్తె వివాహానికి ఉపయోగపడే విధంగా సోమవారం జాతీయ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా వేసి ఆ బాండ్‌ను తన కుమార్తె, తల్లికు అందించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పోలిశెట్టి శ్రీశ్రీ, దిరిశాల హరగోపాల్ వేగిరాతి భాస్కర్, అన్నం బాబ్జి, పబ్బా విజేష్ బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు మోడల్ బుక్స్ అందజేత

గణపవరం: గణపవరం బాలుర హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు మానవతా సంస్థ ఆధ్వర్యాన సోమవారం మోడల్ పేపర్లు, బుక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మానవత జిల్లా నాయకులు తాడేపల్లి మోహన్ రావు, కాకర్ల వినాయక మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులు రానున్న పరీక్షల్లో పాల్గొనుటకు, వారికి మనో ధైర్యం కలగజేయుటకు విద్యావంతులైన నిపుణులతో విద్యార్థులకు తమ కేరీర్ అవగాహనకు వంద పుస్తకాలు కోనిశెట్టి గణేష్ సహకారంతో అందజేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్లడానికి మానవత సంస్థ తన వంత కృషిచేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు పుస్తకాలు అందజేసినందుకు హైస్కూల్ హెచ్‌ఎం ఎం.వీరవేణి, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గంటా అన్నవరం పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించండి : విప్

తాడేపల్లిగూడెం: ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలను ఆదరించాలని ఎంఎల్ఎ, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆధునీకరించిన తహశీల్దార్ నూతన కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ ఎంతో కీలకమైందని, ప్రజలకు నిరంతరం సేవలందించవలసిన బాధ్యత ఉద్యోగులపై ఉందని ఆయన అన్నారు. సమస్యలపై వచ్చిన ప్రజల పట్ల సానుకూలత చూపించాలని అధికారులకు సూచించారు. నూతన కార్యాలయ ఏర్పాటుకు సహకరించిన తహశీల్దార్ సునీల్ కుమార్‌ను ఎంఎల్ఎ అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కాళీకృష్ణ, అన్నపూర్ణ, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - పాలకొల్లు

స్థానిక ఛాంబర్స్ కళాశాల ప్రాంగణంలో సోమవారం ఘనంగా ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ కెవిఆర్.నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రిస్మస్ కేకును కట్ చేశారు. ఏసు ప్రభువు శాంతిని కోరుకున్నారని, విద్యార్థులలో శాంతి, సౌభ్రాతృత్వం, ప్రేమ, అనురాగాలు పంచుకోవాలని విద్యార్థులు రాబోయే అకడమిక్ ఫైనల్ పరీక్షల్లో మంచి మార్కులతో పాస్ అవ్వాలని ఆకాంక్షించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరావు క్రైస్తవ మిషనరీలు దేశ అభివృద్ధిలో వారు చేసిన సేవలను ప్రశంసించారు. మధ్య మధ్యలో శాంతా క్లాస్ చాక్లెట్స్ గిఫ్ట్ వెదజల్లడం, విద్యార్థులు వాటిని పొంది సంతోషాలతో ప్రాంగణమంతా నిండిపోయింది. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కె.సీతారామారావు, ట్రెజరర్ ప్రవీణ్ భాను, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ ఎవిఎస్.మూర్తి, నందుల సీతారామారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.బాబ్జి పాల్గొన్నారు.

గణపవరం : గణపవరం డిగ్రీ కళాశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదర భావం, సహనశీలత్వం వంటి విలువలను నిర్వచనమని అన్నారు. విద్యార్థులు ఈ విలువలను పాటించి ఆచరించాలని సూచించారు. కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ కె.సర్వరావరజితి మాట్లాడుతూ విద్యార్థులు విలువలను ప్రతిబింబించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. వేడుకలలో జూనియర్ అసిస్టెంట్ పి.దేవదాసు, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జెవిటి నాయుడుకు ఘన వీడ్కోలు

ఉండి : గత తొమ్మిది సంవత్సరాలుగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా బాధ్యతలు నిర్వహించి ఉద్యోగోన్నతిపై మహాదేవపట్నం గ్రామ పంచాయతీకి బదిలీ అయిన జెవిటి నాయుడు అభినందనసభలో మండలంలోని ఎన్ఆర్‌పి అగ్రహారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచి ముగ్గల సత్యనారాయణ అన్నారు. సోమవారం ఎన్ఆర్‌పి అగ్రహారం గ్రామపంచాయతీ ప్రాంగణంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన గ్రామపంచాయతీ కార్యదర్శి శివ ఆధ్వర్యంలో జెవిటి నాయుడు వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి మున్నూరి సువర్ణ లక్ష్మి శ్రీనివాస్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, స్థానికులు గోవిందరాజులు ఉన్నారు.

గుమ్మలూరులో నిమ్మ తోట దగ్ధం

పోడూరు : గుమ్మలూరు గ్రామంలో సోమవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తూ 3 ఎకరాల నిమ్మ తోట దగ్ధమైంది. తోట పక్కనున్న పంట చేలో మిగిలిన గడ్డిని సంబంధిత రైతులు తగలబెట్టగా పక్కనున్న నాలుగున్నర ఎకరాల నిమ్మ తోటకు మంటలు వ్యాపించి దాదాపు 3 ఎకరాల విస్తీర్ణంలో నిమ్మతోట పూర్తిగా దగ్ధమైంది. స్థానిక రైతులు ఇచ్చిన సమాచారంతో పాలకొల్లు అగ్నిమాపక సిబ్బంది సంఘటన ప్రదేశానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాద వివరాలను తెలుసుకున్న వెంటనే గ్రామ వీఆర్ఓ లక్ష్మీనారాయణ, ఏఏఓ మేఘన, ఉద్యాన శాఖ సిబ్బంది సంఘటన ప్రదేశానికి చేరుకుని వివరాలను సేకరించారు. తోట పిందె, పూత మీద ఉండటం దాదాపు పది లక్షలు పైబడి కాలిపోయిందని తీవ్ర నష్టం వాటిల్లిందని తోట సాగు చేస్తున్న కౌలు రైతు రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

ఘనంగా ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం

పాలకొల్లు : పాలకొల్లు ఎల్ఐసి బ్రాంచి కార్యాలయంలో ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ ఎబిఎ 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపి స్టేట్ అధ్యక్షులు తొట్టెంపూడి కోటేశ్వరరావు హాజరయ్యారు. జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు అనుబంధంతో ఏర్పడిన ఎబిఎ ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల గురించి నిర్విరామంగా పోరాటాలు చేస్తుందన్నారు. పోరాటాల ఫలితంగా ఎన్నో విజయాలను కూడా సాధించిందని, ముందుముందు ఎన్నో పోరాటాలు చేసి ఏజెంట్ల సమస్యలను పరిష్కరించే విధంగా కృషిచేస్తుందని తెలియజేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు


కాళ్ల : గణిత ఉపాధ్యాయుడును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

పాలకొల్లు రూరల్‌లో : బహుమతులు అందుకున్న విద్యార్థులు

ప్రజాశక్తి - కాళ్ల

గణిత శాస్త్ర రంగంలో తనకంటూ విశిష్టతను సాధించుకున్న మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని సీసలి స్పెషల్ పాఠశాలలో నిర్వహించడం అభినందనీయమని పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ తెనాలి అశోక్ బాబు అన్నారు. సీసలి స్పెషల్ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.రవికుమార్, ఉపాధ్యాయులు మొదట రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిఎఫ్ఎల్ఎన్ కార్యక్రమానికి ఉపయోగపడే విధంగా ఉపాధ్యాయులచే తయారు చేయబడిన టిఎల్ఎం ప్రదర్శన జరిగింది. తదుపరి పిల్లలకు గణితం పట్ల ఆసక్తి కలిగేలా అనేక కృత్యాలు చేయించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల గణిత ఉపాధ్యాయులు జి.సూర్యనారాయణరాజు, టి.బాల బాలాజీలను పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎం కె.స్వామి, జి.రామకృష్ణంరాజు, ఎన్.విజయలక్ష్మి, ఎ.విజయలక్ష్మి, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుమంట్ర : గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం మండలంలోని మార్టేరు వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వేడుకలు నిర్వహించారు. పాఠశాల గణిత ఉపాధ్యాయిని వి.లక్ష్మీ సుందరి మాట్లాడుతూ రామానుజన్ ప్రపంచ ప్రఖ్యాత భారతీయ గణిత మేధావి అన్నారు. ఆయన గణితంలో కొత్త సమస్యలు, పరిష్కారం అంశాల్లో ఎనలేని కృషి చేసారని కొనియాడారు. మరొక గణిత ఉపాధ్యాయుడు కె.యశ్వంత్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ జి.రామారెడ్డి, ఉపాధ్యాయులు సిహెచ్. తులసి, ఎమ్.వెంకటేశ్వర రెడ్డి, కెపి.ప్రభాకర్, యు.అనిత, యు.భారతి, వి.భ్రమరాంబ, కె.కరుణ కుమారి, కె.రూపాదేవి, కెఆర్.విజయ, ఎ.అమర, విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుగొండ : స్థానిక కంబాలవారి వీధిలో గల భాష్యం పాఠశాలలో దేశం గర్వించదగ్గ గణిత మేధావుల్లో ఒకరైన శ్రీనివాస రామానుజన్ 138వ జన్మదిన వేడుకలను విద్యార్థులందరూ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్‌వి.అప్పారావు మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా పేరు సంపాదించిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్ తమిళనాడులో ఓ నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారని జన్మించారని చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను ప్రదర్శించి త్రికోణమితి, ఆల్జీబ్రా, అనలిటికల్ జామెంట్రీ లాంటి విషయాలు సంబంధించిన 6165 సిద్ధాంతాలను ఎలాంటి పుస్తకాల సహాయం లేకుండా అవలీలగా పరిష్కరించారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గణిత శాస్త్ర నమూనాలను, గణితశాస్త్రంలో క్విజ్, పోటీ పరీక్షలు నిర్వహించి వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్: లంకలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాథ్స్ డే కార్యక్రమాన్ని గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నరసాపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి డి.మురళీ సత్యనారాయణ పాల్గొని ప్రపంచ ప్రసిద్ధి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం గురించి విద్యార్థులందరికీ తెలియజేశారు. ఆయనలాగా మీరు కూడా ఉన్నత భావాలతో చదువుకోవాలని అన్నారు. పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికలో విద్యార్థులు చదువుతున్న పద్ధతిని, హాజరు శాతాన్ని, రాస్తున్న పరీక్షల ఫలితాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన గణిత ప్రయోగాలు ప్రదర్శనలు జరిగాయి. హెచ్ఎం కె.రాజశేఖర్, ప్రథమ సహాయకులు జి.జనార్ధన్ రావు, స్టాఫ్ సెక్రెటరీ ఎం.బుచ్చిరాజు, రమణారావు, గణిత ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పాలకొల్లు : స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యాన ప్రఖ్యాత భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి వ్యవహరించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ టి.కృష్ణ, అధ్యాపకులు మొదటిగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. పోస్టర్ ప్రజెంటేషన్, కాంపిటేటివ్ పరీక్షలో విజయం సాధించిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

మొగల్తూరు : భారతదేశం గర్వించదగిన మహోన్నత వ్యక్తి గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ అని పాఠశాల ప్రధానోపాధ్యాయిని పితాని ఇందిర అన్నారు. మండలంలోని కెపి పాలెం గ్రామంలో ఉన్న జెడ్‌పి ఉన్నత పాఠశాలలో సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కెవిఆర్ఎస్ సుబ్రహ్మణ్యం, పి.శ్రీనివాసరావు, చింతపల్లి కృష్ణమోహన్, శ్రీపెద్దిరాజు, కె.శ్రీనివాస్ బాబు, రవి, నరసింహస్వామి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

నరసాపురం : స్థానిక శ్రీవైఎన్ కళాశాల గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యాన శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ.. అతి చిన్న వయసులోనే ప్రపంచ ప్రఖ్యాతి గడించి, ఎన్నో గణిత విశేషాలను చేశారని, విద్యార్థులు ఆయన చేసిన గణాంకాలను తెలుసుకొని, భవిష్యత్ ప్రణాళికలను నిర్మించుకోవాలని అన్నారు. కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు, రీసెర్చ్ అండ్ అకడమిక్ అడ్వైజర్ ఆర్‌వి.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కెఎస్‌వి.రంగారావు, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జిఎస్‌విఎస్.సాయిబాబా, పిజి గణిత శాస్త్ర విభాగాధిపతి జి.రంగబాబు పాల్గొన్నారు.

'ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం మెండు'

మొగల్తూరు: సహజ సిద్ధంగా పండిన కూరగాయలతో ఆరోగ్యం మెండుగా ఉంటుందని తహశీల్దార్ కె.రాజకిషోర్, ఎంపిడిఒ కె.త్రిశూలపాణిలు అన్నారు. మొగల్తూరు పంచాయతీ కోట వద్ద, నక్కవారి పాలెం, కుక్కల వారి తోట గ్రామాల్లో పురుగు మందులు, రసాయనాలు వాడకుండా సహజ సిద్ధంగా పండించిన కూరగాయలను సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గురుజు కనకదుర్గ భవాని, ఎం.దుర్గాభవాని, కె.మహాలక్ష్మీ విక్రయించారు. ఆయా కూరగాయలను పలు శాఖల అధికారులు, ప్రజలు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సహజ సిద్ధంగా పండించిన పంటను వినియోగిస్తే రోగాలు దరిచేరవని వారు అన్నారు. డిప్యూటీ ఎంపిడిఒలు మేడిది నవీన్ కిరణ్, ముచ్చర్ల నాగేశ్వరరావు, ఎంఇఒ యు.సామ్యూల్ జాన్, ఎఒ అబ్దుల్ రహీమ్, ఎఇ వెంకటేశ్వరరావు, ప్రజలు కొనుగోలు చేశారు.

రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు మండపాక విద్యార్థిని

తణుకు: ఈనెల 8వ తేదీన తణుకులో జరిగిన జిల్లా క్రాస్ కంట్రీ (రోడ్ రన్) పోటీల్లో మండపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వి.సుష్మ అండర్-18 విభాగంలో 4 కిలోమీటర్ల పరుగులో ప్రథమ స్థానం సాధించి ఈనెల 24వ తేదీన కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం కె.ఫణిశ్రీ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని, ఫిజికల్ డైరెక్టర్ సంకు సూర్య నారాయణను గ్రామ సర్పంచి జానా వెంకటలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు ఆత్మకూరి రామకృష్ణ, జనసేన నాయకులు జానా శ్రీనివాస్, పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గూడూరి మహాలక్ష్మి, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం : ఆర్‌డిఒ

నరసాపురం : ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు కృషిచేయాలని ఆర్‌డిఒ దాసిరాజు ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 45 ఫిర్యాదులు స్వీకరించారు. సీతారాంపురం రాజుల పాలెంకు చెందిన చిరుకూరి సత్య వరప్రసాద్ తన నివాసం ఎదురుగా ఉన్న గుడి నుంచి అధిక సౌండ్‌తో స్పీకర్లు పెడుతున్నారని, దీనివల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వ స్థలంలో ఉన్న వాటర్ ట్యాంక్‌లు కింద ఉన్న విగ్రహాలు తొలగించాలని విన్నవించారు. దీనిపై ఆర్‌డిఒ స్పందిస్తూ హై కోర్టు ఆర్డర్ ఇచ్చినప్పుడు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని డిఎల్‌పిఒ జ్యోతిర్మయిని ప్రశ్నించారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

తాడేపల్లిగూడెం: ప్రజా సమస్యల వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆర్‌డిఒ కౌసర్ భానో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఆక్రమణలు, సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్‌కు సంబంధించి ఒక్కో అర్జీ అందినట్లు ఆమె వివరించారు. మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, మేనేజర్ రవి సుధాకర్ పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఒక వినతి అందిందని తహశీల్దార్ కె.రాజకిషోర్ తెలిపారు. మొగల్తూరు పంచాయతీ నక్కవారిపాలెంలో వరిచేలో నీళ్లు అందడం లేదని రైతులు వినతి పత్రం అందించారని ఆయన తెలిపారు. ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాణి, ఎంఇఒ యు.శామ్యూల్ జాన్, ఎఇ వెంకటేశ్వరరావు, ఎఒ అబ్దుల్ రహీమ్ ఉన్నారు.

తాగునీరు అందించాలని వినతి

నరసాపురం : మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామ ప్రజలకు తాగునీరు సప్లై లేక ఇతర ప్రాంతాల నుండి వాటర్ క్యాన్ల ద్వారా తెచ్చుకోవడం ఆ గ్రామ ప్రజలకు నిరంతర చర్యగా మారింది. మాజీ సర్పంచి కూనపురెడ్డి వీర వెంకట విజయ రంగారావు దృష్టికి ఆ గ్రామ ప్రజలు తీసుకు రాగా స్పందించిన ఆయన ఆర్‌డిఒ దాసిరాజుకు వినతి పత్రం అందజేసి తక్షణం తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని విజయ రంగారావు కోరారు.

బీచ్‌లో ప్రయోగాత్మకంగా డ్రోన్ పరిశీలన

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని పేరుపాలెం సౌత్, కేపీ పాలెం సౌత్ గ్రామాల్లో విస్తరించి ఉన్న బీచ్‌లో పర్యాటకుల రక్షణ కోసం సమకూర్చిన డ్రోన్‌ను ప్రొఫెసర్ జయశంకర్ ఆధ్వర్యాన సిబ్బంది సోమవారం ప్రయోగాత్మకంగా పరిశీలించారు. దాతలు అందే కాశీ విశ్వేశ్వరరావు రూ.5 లక్షలు, పోలిశెట్టి శ్రీనివాస్ లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఆ నిధులతో సమకూర్చిన డ్రోన్‌ను బీచ్‌లో ఎగరవేసి పరిశీలించారు. ఈ పరిశీలనలో ఎస్ఐ జి.వాసు, సిబ్బంది నాగేంద్ర, శ్రీను తదితరులున్నారు.

సందడిగా హ్యాండీక్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని రుస్తుంబాద లేసు ట్రేడింగ్ సెంటర్లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న హ్యాండీక్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్ సందడిగా మారింది. చుట్టు పక్కల ప్రజలతో పాటు పలు కళాశాలలు, స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి తిలకించారు. దీంతో ప్రాంగణం సందడిగా మారింది. వివిధ రాష్ట్రాలకు చెందిన లేసు, కలంకారి, చిన్నపిల్లల వస్తువుల ఉత్పత్తుల్ని కొనుగోలు చేశారు. ట్రేడింగ్ నిర్వాహకులు కలవకాలను తులసీ, రాకేశ్ శర్మలు వచ్చిన సందర్శకులకు స్టాల్ ఉన్న వస్తువులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఘంటసాల ఎప్పుడూ సజీవుడే

సరిగమ సంగీత పరిషత్ ముగింపు సభలో డాక్టర్ ఎంవిఎస్

ప్రజాశక్తి - ఆకివీడు

అమరజీవి అమర గాయకుడు ఘంటసాల ఎప్పుడూ సజీవుడేనని, ఆయన గాయకుడే కాకుండా సమరశీలి కూడా అని ప్రముఖ వైద్యులు లయన్స్ ఇంటర్నేషనల్ అంబాసిడర్ డాక్టర్ ఎంవి.సూర్యనారాయణ రాజు అన్నారు. ప్రముఖ ఘంటసాల సినీపాటల గాయకుడు సింగవరపు కోటేశ్వరరావు ఘంటసాల జ్ఞాపకార్థం ఏర్పరచిన స్థానిక లలిత కళా సాంస్కృతిక సంస్థ సరిగమ సంగీత పరిషత్ 26వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి సినిమా పాటల పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభకు డాక్టర్ ఎంవిఎస్.రాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేసిన సమయంలో మద్రాసులో ఉన్న తెలుగువారిని నిద్రలేపిన సమరశీలి ఘంటసాల అని గుర్తుచేశారు. ఇటువంటి ఘంటసాల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ సాంస్కృతిక కార్యక్రమం ఎప్పుడు గుర్తుండే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాగడా పత్రిక ఎడిటర్, గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్ సాధించిన తెలుగు సినీ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో ఆకివీడులో పెద్దింట్లమ్మ ఆధారంగా ఒక సినిమా నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. తెలుగు చలన చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ఆగస్టు 15వ తేదీన 15 సినిమాలు ఒకేసారి విడుదల చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మరో ముఖ్య అతిథి తెలుగు భాష సాహితీ కార్యక్రమాల ప్రచారకుడు బుద్ధాల వెంకట రామారావు మాట్లాడారు. అనంతరం తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, వాడ్రేవు సుందర్ రావును సరిగమ సంగీత పరిషత్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో పాటల విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి విశాఖపట్నం నుండి వచ్చిన గాయకుడు ఆర్కే నాయుడు, ద్వితీయ బహుమతి వాడపల్లికి చెందిన మల్లాది లలిత భారతి ప్రియాంక, మూడవ బహుమతి లక్కవరంకు చెందిన ఎస్.శ్రీనివాసులు గెలుపొందారు. కార్యక్రమంలో మొదటగా జబర్దస్త్ కళాకారుడు సునామీ సుధాకర్, స్థానిక కళాకారులతో కలిసి స్కిట్లు ప్రదర్శించారు. నెల్లి వైభవి ప్రదర్శించిన దశావతారం నృత్యం ఆకట్టుకుంది.

అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన సేవలందించాలి

స్మార్ట్ ఫోన్ల పంపిణీలో ఎంఎల్ఎ రాధాకృష్ణ

ప్రజాశక్తి - తణుకు

బాలింతలు, పిల్లలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడంతో పాటు సాంకేతికతను అనుసంధానం చేసే విధంగా సేవలను మరింత విస్తృతం చేయాలని ఎంఎల్ఎ రాధాకృష్ణ కోరారు. సోమవారం తణుకు కూటమి కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీలకు 5జి సెల్ ఫోన్లను అందజేశారు. నియోజకవర్గంలో 251 ఫోన్లు అందజేసి అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 58 వేల స్మార్ట్ ఫోన్‌లను అందజేస్తుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకోడేరు : అంగన్వాడీలకు ప్రభుత్వం మెరుగైన సేవలు అందజేయడం అభినందనీయమని పాలకోడేరు సొసైటీ ఛైర్మన్ కొత్తపల్లి నాగరాజు అన్నారు. పాలకోడేరు సొసైటీలో మండలానికి చెందిన అంగన్వాడీలకు 5జి సెల్ ఫోన్లు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కునదరాజు మురళీకృష్ణంరాజుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ నాగరాజు మాట్లాడుతూ అంగన్వాడీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే జీతభత్యాల విషయంలో ప్రభుత్వం మేలు చేసిందని గుర్తు చేశారు. అలాగే ఖాళీగా ఉన్న పోస్టులు కూడా ఇటీవల భర్తీ చేయడం జరిగిందని చెప్పారు. గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు మెరుగైన అంతర్జాలం సేవలు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో సెల్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. వీటిని సక్రమంగా వినియోగించి ప్రభుత్వ సేవలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ కార్యనిర్వాహణాధికారి పివిఎల్.నరసింహారాజు, ఆకివీడు సిడిపిఒ వాణి విజయరత్నం, పాలకోడేరు మాజీ ఎంపిపి పాలవెంకట చలపతి, అంగన్వాడీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పాలకోడేరు : ఫోన్లు అందిస్తున్న నాగరాజు

పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ ఎన్.మల్లేశ్వరి

పాలకొల్లు రూరల్: పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వైద్య ఆరోగ్య రాష్ట్ర కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రోగ్రాం జాయింట్ డైరెక్టర్ ఎన్.మల్లేశ్వరి అన్నారు. లంకలకోడేరు పిహెచ్‌సి డాక్టర్ నవ్య జీవన్ ఆధ్వర్యాన రెండవ రోజు పల్స్ పోలియో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సర్వేను వైద్య ఆరోగ్య రాష్ట్ర కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రోగ్రాం జాయింట్ డైరెక్టర్ ఎన్.మల్లేశ్వరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి డాక్టర్ నవ్య జీవన్‌ను పల్స్ పోలియో కార్యక్రమంపై వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులు పరిశీలించి, వ్యాక్సిన్ స్టోర్ రూమ్‌లో వ్యాక్సిన్‌ను పరిశీలించారు. అనంతరం దగ్గులూరు సచివాలయంలో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమంలో తనిఖీ చేసి పోలియో చుక్కలు వేయించుకోని వారి వివరాలు అడిగి తెలుసుకుని ఎఎన్ఎంలకు, ఎంఎల్‌హెచ్‌పిలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్య జీవన్ ఇప్పటి వరకు 98 శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని, మిగిలిన వారిని మంగళవారం పూర్తి చేస్తామని తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు, కమ్యూనిటీ హెల్త్ అధికారి హరి వెంకటేశ్వర్లు, పిహెచ్‌ఎన్‌పి ఎలిజిబెత్, ఫార్మసిస్ట్ పివి.స్వామి, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

పురపాలక సంఘ కార్యాలయం-జంగారెడ్డిగూడెం

ఆర్.ఓ.సి.నెం-20/2025/ఇ1 తేది. 22. 12. 2025

జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఈ దిగువ తెలిపన పనులు చేపట్టుటకు ఇ-ప్రొక్యూరుమెంటు ద్వారా టెండరులు పిలువబడుచున్నది.

వ.నెం.	పని వివరము	పనుల సంఖ్య	ECV(రూ.లక్షలలో)
1.	జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల నందు 1) సిసి రోడ్లు & డ్రైన్లు నిర్మాణం (ఒక పని), 2) బిటి రోడ్డు నిర్మాణం 3) మున్సిపల్ పార్క్ అభివృద్ధి చేయుట (సాధారణ నిధుల)	03	49.00

సంబంధిత విరములు **https://tender.apeprocurement.gov.in** వెబ్‌సైటు నందు ది.23.12.2025వ తేది ఉదయం గం.10.00ల నుండి చూడవచ్చును. ఇతర వివరములకు మున్సిపాలిటీ కార్యాలయము, ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు.

సం/- కమీషనర్
జంగారెడ్డిగూడెం మున్సిపాలిటి

రామలింగేశ్వర స్వామి దేవస్థాన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

భీమవరం టౌన్: మండలంలోని తాడేరు గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన పాలకవర్గ సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ఛైర్మన్‌గా టి.తులసీరావు, సభ్యులుగా సిహెచ్.శ్రీకాంత్, సిహెచ్.నాగ వెంకట పద్మావతి, కె.లీలావతి, జి.నిర్మల, ఎ.సాంబ మూర్తి, ఆర్.నాగ దుర్గాదేవి, సిహెచ్.మురళీకృష్ణ, బి.శ్రీను, సి.సత్య శివవర ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని, ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఎఎంసి వైస్ ఛైర్మన్ బండి రమేష్, టౌన్ హాల్ అధ్యక్షులు కోళ్ల రామచంద్రరావు, ఇందుకూరి రామలింగరాజు, బర్రె నెహ్రూ, ఇఒ తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంచాయతీల ఆదాయ వనరులు పెంపొందించాలి : ఎంపిడిఒలు

గణపవరం : గ్రామాల్లో పంచాయతీ ఆదాయం పెంచడానికి కార్యదర్శులు, అధికారులు కృషిచేయాలని గణపవరం ఎంపిడిఒ ఆర్.బేబీశ్రీలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక మండలపరిషత్ భవనంలో మండలాధికారులకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ కంఠంపై ఆదాయం పెరగటానికి అధికారులు ఆలోచించి ఆదాయం పెంచుకొంటే గ్రామాభివృద్ధికి అవకాశాలు కలుగుతుందన్నారు. ఇంటి పన్నులు సక్రమంగా వసూళ్ళ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ పి.సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

ఇరగవరం : ఇరగవరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయతీల సొంత వనరుల ఆదాయాన్ని మెరుగుపరచడానికి వ్యూహాలు, సాంకేతికతను అప్‌గ్రేడ్ చేయుటకు పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, విలేజ్ సర్వే అసిస్టెంట్స్, గ్రామ రెవెన్యూ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ.శ్రీనివాసు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల సొంతవనరుల ఆదాయాన్ని ఏవిధంగా పెంచాలనేది స్థానికంగా ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో పరిశీలించాలన్నారు. అనంతరం కొత్తగా ఉద్యోగోన్నతిపై వచ్చిన పంచాయతీ కార్యదర్శులకు, డిప్యూటీ ఎంపిడిఒలకు ఉద్యోగోన్నతిపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులకు సన్మానం చేశారు. మండలంలోని డిప్యూటీ ఎంపిడిఒ(పిఆర్) పివిఎన్.నరసింహమూర్తి, డిప్యూటీ ఎంపిడిఒ వివి.నారాయణ, అధికారులు హాజరయ్యారు.

పాస్‌పోర్ట్ పోయినది

కేశరి సునీత, భర్త: శ్రీను, డోర్ నెం. 8-45A, తిమ్మారావుగూడెం గ్రామం, చాటపర్రు పోస్ట్, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా నా పాస్‌పోర్ట్ నెం.N2431036 గల నెంబర్ పాస్‌పోర్ట్ తేది.05.12.2025 వ తేదీన మా ఇంటి నుండి బైక్ పై వెళ్తుండగా చాటపర్రు సెంటర్‌లో పడిపోయినది. ఎంత వెతికినా కనబడలేదు. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు.

సంప్రదించండి: 90596 62766

దస్తావేజు పోయినది

పాలకొల్లు పట్టణం కాపురస్తులు పితాని తులసి, భర్త: చిన్ని, డోర్ నెంబర్ 17-06-09, రాజీవ్ నగర్, 10వ వార్డు ఇచ్చిన పత్రిక ప్రకటన ఏమనగా నా తాలూకు పాలకొల్లు పట్టణంలోని టీఎస్ నెంబర్ 872/6, 872/5 లు దాఖలా ప్లాట్ నెంబర్ 30కు చదరపు గజాలు 161.11 స్థలము తాలూకు దస్తావేజు నెంబర్ 66/2012 గల ఒరిజినల్ దస్తావేజు ది.15-10-2025న పట్నంలోని జెరాక్స్ తీయించడానికి మెయిన్ రోడ్డుకు తీసుకుని వెళుతుండగా దారి మధ్యలో ఒరిజినల్ దస్తావేజులు, లింక్ డాక్యుమెంట్లు పడిపోయినవి. దారంతా ఎంత వెతికినా నా ఒరిజినల్ దస్తావేజు దొరకలేదు . ఎవరికైనా దొరికిన ఈ కింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.

సెల్ 9542066064

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం పెనుగొండ గ్రామానికి చెందిన గుడాల దుర్గారావు : తండ్రి నాగరాజు అను నేను నా యొక్క పాస్‌పోర్టు పడిపోయింది. వెంద్ర వారి వీధి నుండి జిరాక్స్ సెంటర్‌కు వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయింది. నా యొక్క పాస్‌పోర్టు నెంబర్ : L9917824 గల పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

గుడాల దుర్గారావు, తండ్రి : నాగరాజు
కరెంట్ ఆఫీస్ దగ్గర, దేవి రోడ్, పెనుగొండ
పెనుగొండ మండలం, ప.గో.జిల్లా.
పిన్ : 534320, సెల్ : 8985147568

మహారాజశ్రీ ఏలూరు అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎక్సైజ్ మెజిస్ట్రేట్

ఒ.యస్.నెం.85/2025

బిట్వీన్ :
వై.లక్ష్మీ దుర్గ ...వాది
Vs
ఎ.నాగేశ్వరరావు & అనదర్ ...ప్రతివాదులు

D1 : అన్నపురెడ్డి నాగేశ్వరరావు, తండ్రి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఎంప్లాయి, డో.నెం.11-91, వట్లూరు, పెదపాడు మండలం-534007, ఏలూరు జిల్లా.

పై నెంబరు దావా యందు మొదటి ప్రతివాదికి నోటీసు నిమిత్తం ది.24-12-2025 వాయిదా అయి ఉన్నది. పై తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలున్నచో తెల్పుకోనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

జగ్గవరపు సురేష్‌కుమార్ రెడ్డి
అడ్వకేట్, ఏలూరు.
సెల్: 9441606789